
# జనపదం
J A N A P A D H A M

హైదరాబాద్ | మంగళవారం 15 అక్టోబర్ 2024 | సంచిక: 1 సంపుటి: 127

తెలుగు దినపత్రిక


## పెట్టుబడులతో వస్తే అన్ని సదుపాయాలు



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎఫ్ఐటీ కంపెనీకి భరోసా కల్పించిన సీఎం
- దుద్దిళ్లతో కలిసి కొంగర కలాన్‌లోని ఫాక్స్ కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ ఫ్యాక్టరీ సందర్శన..

4



## కాంగ్రెస్ అంటేనే మోసం..

### కడుపునింపడానికే కేసీఆర్ తాపత్రయం.. కడుపు కొడ్తున్న రేవంత్ సర్కార్.. మాజీ మంత్రి హరీష్ రావు ఆందోల్ లో అట్టహాసంగా అలయ్.. బలయ్..

**జనపదం, హైదరాబాద్ సిటీ**

ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో కేసీఆర్ పాలన సాగిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి కడుపుకొడుతూ రాక్షస పాలనా సాగిస్తున్నదని మాజీ మంత్రి హరీష్ రావు దుయ్యబట్టారు. సోమవారం ఆందోల్ లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలాయ్ కి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పది నెలల పాలనలో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, పండుగలను ప్రశాంతంగా చేసుకోలేని దుస్థితి తెలంగాణలో దాపురించిందన్నారు. బతుకమ్మలకు చీరలు ఇవ్వలేని పరిస్థితి ఉన్నదని గత ప్రభుత్వం ఒక చీర ఇస్తే మేము రెండు చీరలు ఇస్తామన్నారని, తర్వాత 500 ఇస్తామన్నారని, కానీ అటు చీరలు ఇవ్వక, ఇటు డబ్బులు ఇవ్వక మోసం చేసిందని విమర్శించారు.



**హామీలు నెరవేర్చిందే లేదు..**

కాంగ్రెస్ సర్కార్ ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని, రుణమాఫీ లేదు, ఉద్యోగుల ఊపే లేదన్నారు. ......(తరువాయి 4లో)




## పోతరా.. లేదా...?

- ఐఏఎస్, ఐపీఎస్ విభజనపై అయోమయం
- మళ్లీ క్యాట్ను ఆశ్రయించిన పలువురు సివిల్ సర్వెంట్లు..
- తెలంగాణలోనే ఉంటాం.. ఏపీకి వెళ్లమని పిటిషన్
- నేడు విచారణ..

**జనపదం, హైదరాబాద్ సిటీ**

రాష్ట్రాన్ని విడిచి వెళ్లేందుకు పలువురు ఐఏఎస్ అధికారులకు మనసొప్పడం లేదు. ఇక్కడే ఉంటామంటూ కేంద్ర పరిపాలన ట్రిబ్యూనల్ ను పలువురు ఐఏఎస్‌లు ఆశ్రయించారు. క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. తెలంగాణలోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ముగ్గురు ఐఏఎస్‌లు, ఏపీలోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఐఏఎస్ సృజన కోరారు. ఈ నలుగురు ఐఏఎస్‌లు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ రేపు ఈ పిటిషన్లపై విచారణ జరపనుంది.

తెలంగాణలో కొనసాగుతోన్న ఏపీ కేడర్ కు చెందిన 11 మంది ఐఏఎస్ లను తిరిగి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జీహెచ్ఎంసీ కమిషనర్ గా కొనసాగుతోన్న ఆమ్రపాలితో పాటు ......(తరువాయి 4లో)

# పెట్టె నిండింది.. గిట్టుబాటైంది..

- ఖజానా భర్తీకి సర్కార్ కసరత్తు..
- ఫుల్ కిక్కిచ్చిన మద్యం అమ్మకాలు..
- ప్రయాణంలోనూ వడ్డింపునకు దిగిన ప్రభుత్వం..
- చార్జీల మోతతో మరింత రాబడి..
- పెద్దపండుగ వేళ భారీగా కలెక్షన్ల వాన..
- రేవంత్ ప్రభుత్వానికి కొత్త జోష్ ఇచ్చిన దసరా..



**ఎట్లైనా సరే నింపుకోవాలి. ఎవ్వరు ఏమన్నా అనుకోని., ఎట్లనన్నా అర్థం చేసుకోని. గల్లపెట్టె గలగలలాడాలంటే ఏదైనా చేయాల్సిందే. మడికట్టుకుని కూర్చుంటే ఆరిపోయే పరిస్థితులు దాపురిస్తున్నాయి. పేరు పెద్దరికం.., తీరు దౌర్భాగ్యం.. కాకముందే సదురుకుంటేనే మంచిది. ఖజానాకు మూటలు తరలొచ్చే దారులను పెంచుకుని, ముమ్ముందు పైసల కష్టాలు లేకుండా చేసుకుంటేనే బాగుంటుంది. ఏ మాత్రం తేడా వచ్చినా అంతే అని సర్కార్ కసరత్తు ఫలితాలిచ్చినట్టే అనిపిస్తున్నది. అందునా దసరా కలిసొచ్చింది. అటు మద్యం అమ్మకాలు మత్తు దించేలా జరగ్గా, ఇటు ఊర్లకు పయనమైన ప్రజలకు వడ్డింపులతో వచ్చిన రాబడి మరింత ఊపునిచ్చింది. పండుగ పూట ఇంటిల్లిపాది సంబురాలతో పల్లెలన్నీ పులకించగా, రాష్ట్ర సర్కార్ కూడా అంచనాకు మించిన రాబడితో ఫుల్ జోష్ లో మునిగిపోయింది. ఒక్క దెబ్బకు రెండు పిట్టల మాదిరిగా, ఒక్క పండక్కు రెండు వైపుల ఆదాయంతో కొంచెం చెయ్యి తిప్పుకున్నట్లైంది.**

**జనపదం బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వానికి దసరా మాంచి జోష్ తీసుకొచ్చింది. పుట్టెడు కష్టాల్లో, అందునా అప్పుల్లో ఉన్న సర్కార్ కు పండుగ మంచిగనే గిట్టుబాటైంది. తెలంగాణలో పెద్ద పండుగ బతుకమ్మ, దసరా. పల్లెలన్నీ పిల్లాపాపలు., బంధుమిత్రులతో కళకళలాడాయి. మర్యాదల్లో తగ్గేదేలే.. అన్నట్టుగా మద్యం అమ్మకాలు ఊపందుకున్నాయి. నగరమంతా ఊరిబాటపట్టడంతో అటు ఆర్టీసీ కూడా దొరికిందే బుక్క అన్నట్టుగా క్యాష్ చేసుకునే ప్రయత్నంలో సక్సెస్ అయింది. వడ్డింపులు డబుల్ చేసి డబ్బులు రాల్చుకుంది. ఇటు మద్యం ఏరులై పారగా, అటు బస్సు ప్రయాణాలతో కూడా లెక్కకు మించి ఆదాయం సమకూరింది. దసరాతో రాష్ట్ర సర్కార్ కు కొంచెం మెదలు తిప్పుకునే వెసులుబాటు కలిగింది. కాగా, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ మాత్రం చార్జీల పెంపు అబద్ధమని, అలాంటి ప్రచారాలను నమ్మొద్దన్నారు. కేవలం పండుగ వేళ కొన్ని లెక్కల ప్రకారం మాత్రమే తేడాలుంటాయని పేర్కొన్నారు.

రేవంత్ సర్కార్ దసరా టార్గెట్ గా గల్లపెట్టె నింపుకుంది. ప్రజల అవసరాలను క్యాష్ చేసుకోవడానికి ఏ మాత్రం వెనకాడకుండా చర్యలకు ఉపక్రమించింది. అమ్మకాలకు సరిపడ మద్యం సరఫరా చేసి అటు మద్యం ప్రియులను సంతృప్తి పర్చడమే కాకుండా, ఇటు తనకు తాను కూడా ఎంతో సంతోషంగా ఉండేలా సంపాదించింది.

### ప్రయాణికులపై 'ప్రత్యేక' భారం

ఆర్టీసీ ఛార్జీలు చూసి షాక్..

పండుగ వేళ నెత్తిన పిడుగు..

### ఫుల్లుగా తాగేశారు..

అంచనాకు మించి లిక్కర్ సేల్స్..

దసరాకు గుంజుడే గుంజుడు..

11 రోజుల్లో రూ.1057 కోట్ల మద్యం విక్రయాలు..

4

### ఆర్టీసీ టికెట్ ధరలు పెంచలేదు

రెగ్యులర్, స్పెషల్ సర్వీసుల టికెట్ ధరల్లో తేడాలు సాధారణమే

బస్సు ఛార్జీల పెంపు ప్రచారం అవాస్తవం

టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్

## కూల్చొద్దు...

### కోర్టుకెక్కిన బాధితులు..




- కట్టడాలపై మార్కింగ్ చేయటంతో ఆందోళన
- దశాబ్దాలుగా నివాసం ఉంటున్నామని పిటిషన్
- గోడలకు వెలసిన స్టే ఆర్డర్లు..
- మూసీ పరివాహక ప్రాంతాల్లో సుమారు వంద ఇండ్లకు..
- సర్కార్ దూకుడుకు బాధితుల కళ్లెం..
- రేపు పిటిషన్లపై విచారణ

**జనపదం, బ్యూరో**

మూసీ సుందరీకరణ పేరిట.. లక్షలాది ఇండ్లను నేలమట్టం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు ఇండ్లకు రెడ్ మార్క్ వేశారు. అధికారులు కొంతమం ది నివాసితులను కూడా ఖాళీ చేయిం చారు. ఈ క్రమంలో కోట్ల రూపాయలు పోసి కొన్న తమ ఇండ్ల జోలికి రావొద్దం టూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొందరు హెచ్చరించారు. అయినా రేవంత్ సర్కా ర్ వెనక్కి తగ్గక పోవడంతో బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. ఇక తమ ఇండ్లను కూల్చివేయవద్దంటూ మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని చైతన్యపురి, ఫణిగిరి కాలనీ, సత్యానగర్, కొత్తపేటలో మూసీ పరివాహక ప్రాంతాల్లో ఏ ఇంటి వద్ద చూసిన కోర్టు స్టే లే దర్శనమిస్తున్నాయి. దాదాపు 100 ఇండ్ల యజమానులు స్టే తెచ్చుకున్నారు. ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ లలో నిర్మాణాలను కూల్చాల్సిందే అని నిర్ణయించుకున్న హైడ్రా రాష్ట్ర సర్కార్ సహకారంతో దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రెడ్ మార్కింగ్ చేస్తుండడంతో ప్రజల్లో ఆందోళన పెరిగిపోయాయి. యంత్రాంగం ఇళ్లకు రెడ్ మార్క్ గీస్తుండడంతో దశాబ్దాలుగా ఉంటున్న నివాసాలను వదిలేసి ఎలా వెళ్లాలని స్థానికులు ఆందోళనకు దిగారు. తమ ఇండ్లను కూల్చకుండా ఆదేశాలు ఇవ్వాలని కోర్టు కెళ్లారు.

**దయచేసి మా ఇండ్ల జోలికి రాకండి. ఎంతో కష్టపడి కొనుక్కున్నాం. చేసిన అప్పులు కూడా ఇంకా తీరలేదు. దశాబ్దాలుగా కలలు కని, పైసాపైసా కూడేసి నిజం చేసుకున్న కలను మధ్యలోనే తుంచేయొద్దు. మా బతుకులేవో మమ్మల్ని బతకనివ్వండి. ఉరిమురిమి మంగళం మీద పడ్డట్టు పెద్దోళ్లుపెద్దోళ్లంతా కలిసి మా బక్కపేదోళ్లమీద పడడం ఎంత వరకు కరెక్ట్. మీకు మీకు ఉంటే ఎక్కడైనా చూసుకోండి.., మరెక్కడైనా తేల్చుకోండి. అంతేగానీ మమ్మల్ని బజారుకీడ్చొద్దు. అని నెత్తీనోరు కొట్టుకుని చెప్పినా వినకపోవడంతో ఆ బాధితులంతా కోర్టును ఆశ్రయించారు. తమకు న్యాయం చేయాలని, ఉన్నఫళంగా ఇంతటి ఉపద్రవానికి ఒడిగడుతున్న రాష్ట్ర సర్కార్ దూకుడుకు కళ్లెం వేయాలని అభ్యర్థించారు. తమ ఇండ్లకు సంబంధించిన ఆధారాలు, అప్పుల వివరాలు వంటికి విన్నవించుకున్నారు. దీంతో కూల్చండి ఆపండి., తర్వాత విషయం తేలుద్దాం.. అనే రీతిలో హైకోర్టు స్టే విధించింది. సదరు స్టే కాపీలను ప్రతి గడపకు అంటించి పరుగెత్తుకొస్తున్న యంత్రాలను, మాంచి కసిమీదున్న అధికారులను బ్రేకులేయండి.. అని సూచిస్తున్నారు.**

## మూసీకి మరణశాసనం.. ముఖ్యమంత్రి ఘనకార్యం..

- వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ తో నది అంతర్థానం
- పదేళ్లు ఒత్తిడి తెచ్చినా స్టేషన్ నిర్మాణానికి అంగీకరించలేదు..
- ద్వీపాల్లో ఏర్పాటు చేయాల్సిన రాడార్ తెలంగాణలోనా..?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... - వివరాలు 2లో



## 'గాంధీ'కి సాయిబాబా పార్థివదేహం

2

సందర్శనార్థం ఇంటివద్ద ఏర్పాట్లు..

భారీగా తరలివచ్చిన నాయకులు, అభిమానులు..

గన్ పార్కు వద్ద సంతాపసభకు నిరాకరణ

మాజీమంత్రి కేటీఆర్ కు చేదు అనుభవం



## కేటీఆర్.. గో బ్యాక్

- సాయిబాబకు నివాళి అర్పించేందుకు వెళ్లిన మాజీ మంత్రి
- అడ్డుకున్న పౌర హక్కుల ప్రతినిధులు
- అంతకు ముందు గన్ పార్క్ దగ్గర ఉద్రిక్తత

**జనపదం, హైదరాబాద్ సిటీ:** ఇటీవల కన్నుమూసిన ప్రొఫెసర్ సాయిబాబ భౌతికకాయానికి నివాళులు అర్పించేందుకు వెళ్లిన మాజీ మంత్రి కేటీఆర్ కు నిరసన సెగ తగిలింది. కేటీఆర్ గోబ్యాక్ అని నినాదాలు చేశారు. అక్కడ ఉన్న ఉద్యమకారులు, పౌర హక్కుల నేతల నుంచి కేటీఆర్ కు నిరసన సెగ తగిలింది. కేటీఆర్ గో బ్యాక్ అంటూ నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ఉపా కేసులతో ఉద్యమకారులను జైలుకు పంపారని ఆరోపించారు. ఉద్యకారులపై ఉక్కుపాదం మోపింది బీఆర్ఎస్ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ప్రొఫెసర్ కోదండరాం, విమలక్క, హరగోపాల్ లాంటి నేతలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసింది ఎలా మరిచిపోతాం అని ఉద్యమకారులు, పౌర హక్కుల సంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ప్రొఫెసర్ సాయిబాబా భౌతికకాయానికి నివాళులు అర్పించి వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## అస్సలే వద్దు...

### దామగుండంలో రాడార్ స్టేషన్..




- నిర్మాణానికి ముహూర్తం ఖరారు చేసిన నేవీ..
- నేడు శంకుస్థాపనకు ఏర్పాట్లు పూర్తి
- భగ్గుమంటున్న ప్రజలు.. నిరసనకు పిలుపు..
- సహజ అటవీ సంపద నాశనమవుతుందని ఆందోళన..

**జనపదం, వికారాబాద్:**

ఓవైపు భారత నావికాదళం 14 ఏండ్ల పోరాటం.. మరోవైపు పర్యావరణ సంస్థల వ్యతిరేకత కారణంగా దామగుండంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. భారత నావికాదళం 14 ఏళ్ల ప్రయత్నాలు నేడు తీరుతున్నాయి. వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని దామగుండం అటవీ ప్రాంతంలో భారత నావికాదళం నిర్మించనున్న వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణానికి ముహూర్తం కుదిరింది. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కేంద్ర రక్షణ ......(తరువాయి 2లో)

## 17న ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

**జనపదం, బ్యూరో:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ ఈ నెలాఖరులోపు పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 17వ తేదీన జరగనున్న సీడబ్ల్యుసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హాజరు కానుండడంతో మరుసటి రోజున మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ పెద్దలతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెలాఖరులోపు కేబినెట్ విస్తరణ ప్రక్రియ పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఏఐసీసీ ఉన్నట్లు తెలుస్తోంది. సీడబ్ల్యూసీ సభ్యులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్ రెడ్డిలు కూడా ఈ సమావేశానికి హాజరవుతారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశం కోసం ఈ నెల 16వ తేదీ రాత్రికి సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లే అవకాశం ఉంది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ 16వ తేదీ రాత్రి కానీ, 17వ తేదీ ఉదయం కానీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

### ఏఐటీయూసీ నారాయణ పేట జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్

### ధన్వాడ ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట కార్మికుల ధర్నా

**జనపదం, నారాయణపేట:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లోడింగ్, అన్ లోడింగ్ హమాలి కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని అమలు చేసి వెల్ఫేర్ బోర్డు ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ నారాయణ పేట జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో ఏఐటియుసి హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు తహల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని కు అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనుసంధానంగా ఉంటూ మూటలు బస్తాలు మోసే హమాలీ కార్మికుల పట్ల దశాబ్దాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివక్షత చూపిస్తూ, కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని వెంకటేష్ ఆరోపించారు. 77 ఏళ్ల స్వాతంత్ర పాలనలో 50 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు గాక కట్టు బానిస ల్లాగా వెట్టి చాకిరి చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నారని వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ హెల్త్ కార్డులు, యూనిఫామ్ సౌకర్యం, పీఎఫ్ ప్రావిడెంట్ ఫండ్ చట్టం అమలు, 55 ఏళ్లు నిండిన కార్మికులకు నెలకు రూ. 5 వేల పెన్షన్ ఇవ్వాలని, సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా పరిహారం ఇవ్వాలని, హమాలి కార్మికులకు ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ల ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలి యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షులు నీరటి భానుచందర్, నీలి కథలప్ప, మల్లేష్, కురుమూర్తి పాల్గొన్నారు..

# మూసీకి మరణశాసనం..

- ముఖ్యమంత్రి ఘనకార్యం..
- వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ తో నది అంతర్ధానం
- పదేళ్లు ఒత్తిడి తెచ్చినా స్టేషన్ నిర్మాణానికి అంగీకరించలేదు..
- ద్వీపాల్లో ఏర్పాటు చేయాల్సిన రాడార్ తెలంగాణలోనా..?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్...

**జనపదం, వికారాబాద్:** వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఓ వైపు మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతూనే మరోవైపు మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపటమేమిటనీ కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏం ప్రయోజనాలు ఆశించి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి ఈ ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేస్తుండటాన్ని బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు.

### తీవ్ర నష్టం...

దామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని కేటీఆర్ చెప్పారు. దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికి వేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలే లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఎందుకు తెలంగాణలో నిర్మిస్తున్నారో చెప్పాలన్నారు. మాట్లాడితే మూసీ పరిరక్షణ అని చెబుతున్న ముఖ్యమంత్రి మూసీనే ప్రమాదంలో పెట్టే ఈ ప్రాజెక్ట్ కు ఎందుకు అంగీకారం తెలిపారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల సమయంలో ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ తమ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ కు అంగీకారం తెలపలేదని కేటీఆర్ గుర్తు చేశారు. దేశంలోనే అటవీ సామర్థ్యాన్ని పెంచేందుకు హరిత హారం చేపట్టి అటవీ విస్తీర్ణాన్ని బీఆర్ఎస్ సర్కార్ పెంచిందన్నారు. అలాంటిది రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగాన్ని నాశనం చేసేలా చర్యలు చేపట్టటమేమిటనీ కేటీఆర్ ప్రశ్నించారు.



### అక్కడో న్యాయం.. ఇక్కడోటా..?

గంగానది జన్మస్థానం గంగోత్రి వద్ద 150 కిలోమీటర్ల పరిధిని కేంద్రం ఎకో సెన్సిటివ్ జోన్ గా ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గంగోత్రికి ఒక న్యాయం, మా మూసీ నదికి మరో న్యాయమా అంటూ నిలదీశారు. దామగుండం లో ఏర్పాటు చేస్తున్న రాడార్ కేంద్రం వికారాబాద్ అడవుల్లోనే మూసీ జన్మస్థానం లోనే ఉందన్నారు. నది పుట్టిన ప్రాంతాన్ని "ఎకో సెన్సిటివ్ జోన్"గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నేవీ రాడార్ ఏర్పాటుతో మూసీ నది అంతర్ధానం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "సోర్స్ అఫ్ ద రివర్"పై ఇది గొడ్డలి పెట్టని చెప్పారు. మూసీ నది పురుడు పోసుకున్న చోట 12 లక్షల చెట్ల నరికివేతతో కోలుకోలేని అనర్థం జరుగుతుందన్నారు. పర్యావరణ సమతుల్యతకు పెనుప్రమాదాన్ని సృష్టించే ఈ ప్రాజెక్ట్ ను విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### రేవంత్ డ్రామాలు..

మూసీ నదిని ఫణంగా పెట్టేందుకు సహకరిస్తూ మరో వైపు మూసీ పరిరక్షణ అంటూ ముఖ్యమంత్రి డ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూసీ పరిరక్షణ పై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాడార్ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకారం తెలిపేది కాదన్నారు. మూసీ పేరుతో వేల కోట్ల దోపిడీ చేయాలన్న ఆలోచనే తప్ప నిజంగా నది పరిరక్షణపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. దేశ రక్షణ విషయంలో తెలంగాణ ముందుంటుంది కానీ జనావాసాల లేని చోట్ల ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి నష్టం చేస్తామంటే అంగీకరించమని చెప్పారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.



## బంగాళాఖాతంలో అల్పపీడనం

### ఐదు రోజులు వానలు

**జనపదం, బ్యూరో: రాష్ట్రంలో** రాగల ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకా శం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల ఉరు ములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అవకాశం ఉందని పే ర్కొంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. వాయువ్య దిశగా కదులుతూ మరింత బలంగా మారుతుందని పేర్కొంది. మంగళవారం ఉదయం వరకు మధ్య బంగాళాఖాతం వరకు చేరుతుందని చెప్పింది. ఆ తర్వాత రెండురోజుల్లో మరింత ముందుకు కదులుతూ పశ్చిమ వాయువ దశగా కదులుతూ తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఏపీ తీరాలకు చేరే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం నిర్మల్, నిజామాబాద్, కొ త్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపే ట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, భు వనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చ ల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగా రెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జో గులాంబ గద్వాల జిల్లాల్లో వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ క్రమంలో జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.


# కేసీఆర్ మూలాలు తొలగించే కుట్ర

- పగే లక్ష్యంగా పరిపాలన చేస్తున్న రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో ఉన్న గురుకులాలన్నీ సమీకృతమే
- ఈ విషయం సీఎంకు తెలియక పోవడం బాధాకరం..
- రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయ్..
- ఆచరణలో ఎక్కడ సాధ్యం కావడం లేదు...!
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**జనపదం, హైదరాబాద్:** దేశంలో ఎక్కడ లేని విధంగా రెసిడెన్షియల్ స్కూళ్ల వ్యవస్థ రాష్ట్రంలోనే మొట్టమొదట ప్రారంభించిన నాయకుడు కేసీఆర్ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్ర పాలనలో మొక్కుబడిగా ఉన్న గురుకుల పాఠశాలలను దేశమే అబ్బుర పడేలా తీర్చిదిద్దింది కేసీఆరేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ గురుకుల పాఠశాలలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త పేరు పెట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురుకులపై అవగాహన లేక పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 1971లో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు గురుకులాలను ఏర్పాటు చేశారని, ఆ గురుకులాలకు కొనసాగింపుగా కేసీఆర్ 3 రెట్లు పెంచిన గురుకులాలన్నీ సమీకృతమే అని గుర్తు చేశారు. ఒక వ్యవస్థలో ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలు లక్షల రూపాయలు వెచ్చించలేక చదువుకు అనేక సంవత్సరాలుగా దూరం ఉండి, నిరుపేద విద్యార్థులకు ఉన్నతస్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావాలని ఉద్దేశంతోనే రెసిడెన్షియల్ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో ఆ కమ్యూనిటీ కి 75 శాతంలకు 25 శాతం ఇతరులకు ప్రవేశాలు కల్పిస్తున్నారని, ఇప్పటికే ఒక మండలంలో రెండు రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క రెసిడెన్షియల్ స్కూల్ నుంచి 600 నుంచి 650 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఒక్కో విద్యార్థిపై కేసీఆర్ ప్రభుత్వం లక్ష ఇరవై వేల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. ఇందులో అధునాతనమైన భవనాలు, బుక్స్, బట్టలు లైబ్రరీ, విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సహించడం, కాంపిటీషన్ పరీక్షలకు ప్రోత్సహించడం, ఇవన్నీ కూడా కేసీఆర్ ప్రభుత్వంలో నిర్వహించడం జరిగిందన్నారు. సీఓఈ (సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ) వ్యవస్థ ఎక్కడ లేదని, ఈ వ్యవస్థ తీసుకొచ్చిన తర్వాత నారాయణ, శ్రీ చైతన్య స్కూల్స్, కాలేజీలలో ఏ రకమైన కోచింగ్ నిర్వహిస్తున్నారో అదే విధంగా 12 COE స్కూల్, కాలేజీలను ఏర్పాటు చేయడం తో పాటు, సైనిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉంటూ చదువుకు దూరంగా ఉన్న మహిళల కోసం ప్రోత్సహించాలనే ఉద్దేశం తోటి 30 డిగ్రీ రెసిడెన్షియల్ స్కూల్లను ఒకేసారి ప్రారంభించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ లో రోడ్డు మీదకు విద్యార్థులు వస్తున్నారని, పాము కాటు తో కలుషితమైన ఆహారం తిని ఇప్పటికే 37 మంది విద్యార్థులు చనిపోతే ముఖ్యమంత్రి పట్టించుకోని పరిస్థితి అంటూ మండిపడ్డారు. నిజంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటి వరకు ఉన్న రెసిడెన్షియల్ స్కూల్ ను ఇంకా గొప్పగా తీర్చిదిద్దడం తో పాటు మరిన్ని రెసిడెన్షియల్ స్కూల్ స్థాపనకు ప్రయత్నం చేయాలన్నారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి తప్పా ఆచరలో ఎక్కడ సాధ్యం కావడం లేదని, చెప్పిన మాట ఏ ఒక్కటి కూడా ఆచరలో సాధ్యం కాలేదని విమర్శించారు.

# అస్సలే వద్దు..



**(మొదటిపేజీ తరువాయి)** శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నేవీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గత 14 ఏళ్లుగా ఈ రాడార్ స్టేషన్ నిర్మాణానికి నావికాదళం ప్రయత్నాలు చేస్తోంది. 2010 నుంచి 2023 వరకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతూనే ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ విషయంపై రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఆయన సమక్షంలోనే ఈ ఏడాది జనవరి 24న రిజర్వు ఫారెస్ట్ లోని 2,900 ఎకరాలను అటవీ అధికారులు నావికా దళానికి అప్పగించారు. దీంతో రాడార్ స్టేషన్‌కు అవసరమైన భూములు అందుబాటులోకి రావడంతో నేడు శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు చేశారు. హైదరాబాద్‌కు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న దామగుండంలోని అటవీ ప్రాంతం మొత్తం 3,260 ఎకరాల్లో విస్తరించి ఉంది. నగరం నుంచి చాలా మంది భక్తులు ఇక్కడికి వచ్చిపోతుంటారు. ఈ ప్రాంతంలో చాలా వరకు సినిమా షూటింగ్స్ కూడా జరుపుకున్నాయి. ఈ అడవిని ఆనుకొని సుమారు 20 వరకు చిన్న పల్లెలు, తండాలున్నాయి. పశువుల మేత, ఇతరత్రా అవసరాలకు స్థానిక ప్రజలు ఈ అడవిపై ఆధారపడుతుంటారు. అడవి మధ్యలో చిన్న చిన్న నీటివనరులు, వాగులు వంకలున్నాయి. ఎంతో అహ్లాదకరంగా ఉండే ఈ అటవీ ప్రాంతంలో జీవవైవిధ్యం కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. పెద్ద జంతువులేవీ లేకపోయినా రకరకాల పక్షులు, జింకలు, దుప్పులు కనిపిస్తాయి. ఇక్కడ అనేక ఔషధ మొక్కలు ఉండటంతో చాలా మంది శాస్త్రవేత్తలు ఈ ప్రాంతంలో నిత్యం అన్వేషణ సాగిస్తుంటారు.

### అందుకే వ్యతిరేకత..

ఇలాంటి ఈ అటవీ ప్రాంతంలోని భూములో 2900 ఎకరాలను నేవీకి అప్పగించారు. ఆ భూముల్లో లక్షా 93 వేల చెట్లున్నట్లు గుర్తించారు. మరో 300 నుంచి 400 ఎకరాల్లో గడ్డి భూములున్నాయి. నేవీకి అప్పగించిన భూముల్లోని చెట్లను పూర్తిగా తొలగించబోమని అధికారులు చెబుతున్నారు. అవసరమైతే తొలగించాల్సిన చెట్లను వేళ్లతో సహా పెకిలించి గడ్డిభూముల్లో నాటాలని అటవీ శాఖ అధికారులు అంచనాలు వేశారు. విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న ఈస్టర్న్ నావల్ క మాండ్ దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ను నిర్మించబోతుంది. వీఎల్ఎఫ్ అంటే వెరీలో ఫ్రీక్వెన్సీ రాడార్ అంటారు. ఈ రాడార్ వ్యవస్థ ద్వారా సముద్రంలో ఉన్న ఓడలు, జలాంతర్గాముల్లోని సిబ్బందితో సమాచారాన్ని పంచుకోవచ్చు. ఈ వ్యవస్థ 3 కేజీహెచ్‌జడ్ నుంచి 30 కేజీహెచ్‌జడ్ రేంజ్లో తరంగాలను ప్రసారం చేస్తోంది. నీటిలో 40 మీటర్ల లోతు వరకు ఈ తరం గాలు వెళ్తాయి. అలాగే ఈ వ్యవస్థ వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న వాటికి సిగ్నల్స్ చేరవేయగలదు. రక్షణ రంగంతోపాటు ఇతర రేడియో కమ్యునికేషన్ అవసరాల కోసం ఈ సాంకేతికతను వినియోగిస్తారు. దేశంలో ఇది రెండో అతిపెద్ద స్టేషన్. ఒకటి తమిళనాడు లోని తిరునల్వేలిలో ఉండగా ఇప్పుడు దామగుండంలో రెండో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. సముద్రం లేని తెలంగాణలో నేవి రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ఏంటనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన ఆరేబియా సముద్రంలో ఉన్న ఓడలు, జలాంతర్గాముల్లోని సిబ్బందితో మాట్లాడటానికి వీలుగా ఈ రెండు ప్రాంతా లకు మధ్యలో ఉన్న తెలంగాణలోని దామ గుండం ప్రాంతాన్ని నేవీ ఎంచుకుంది. సముద్ర మట్టానికి 360 ఎడుగుల ఎత్తున ఉండటం అటవీ ప్రాంతం కావడం, హైదరాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలో ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని నేవి అధికారులు చెబుతున్నారు. దామగుండం రిజర్వు ఫారెస్ట్ లో రాడార్ స్టేషన్ నిర్మాణా న్ని పలు పర్యావరణ సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి. పచ్చదనం, జీవ వైవిధ్యంపై ప్రభా వం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నా యి. మూసీ, ఈసీ నదులు ప్రమాదంలో పడతాయని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరానికి వరద ముంపు కూడా ఉండబోతుందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వాలకు లేఖలతోపాటు న్యాయస్థానాల్లో అనేక కేసులు దాఖలయ్యాయి. మరోవైపు ఈ స్టేషన్కు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు కూడా దశాబ్దకాలంగా దామగుం డం అటవీ సంరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ పేరుతో పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. సుమారు 2500 కోట్ల రూపాయలతో ఈ రాడార్ స్టేషన్ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. 2027 నాటికి ఈ స్టేషన్ను అందుబాటులోకి తీసుకురావాలని నేవీ అధికారులు భావిస్తున్నారు.

### మేధావుల లేఖలు..

దామగుండం నేవీ రాడార్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయవద్దంటూ పలువురు మేధావులు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాశారు. అడవి స్వతంత్ర ప్రజా పోరాట యాత్ర, తెలంగాణ సేవ్ దామగుండం ఫారెస్ట్ ఫోరం, పర్యావరణ ప్రేమికులు, మేధావులు మొత్తం 44 మందితో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మంత్రిత్వ శాఖ, కేంద్ర మంత్రి, సీఎంకు లేఖ రాశారు. ప్రజాభిప్రాయాలు తీసుకోకుండా అడవిని తొలిగించడాన్ని తప్పుపట్టారు. మరోవైపు దామగుండంలో 12 లక్షల చెట్లను నరికివేస్తున్నారని పర్యావరణ కార్యకర్తలు నిరసనకు దిగారు.

# ఆన్‌లైన్‌లో గ్రూప్-1 మెయిన్స్ హాల్ టికెట్లు

**జనపదం, ఎడ్యుకేషన్:** గ్రూప్–1 మెయిన్స్ హాల్ టికెట్లను టీజీపీఎస్సీ సోమవారం మధ్యాహ్నం విడుదల చేసింది. హాల్ టికెట్లను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 21 ఉదయం వరకు హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. హైదరాబాద్(హెచ్ఎండీఏతో సహా) పరిధిలో అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. 563 గ్రూప్–1 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రిలిమ్స్ పరీక్షలను నిర్వహించి ఫలితాలను కూడా విడుదల చేసింది. మెయిన్స్ పరీక్షల నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నది. ఇప్పటికే గైడ్‌లైన్స్ కూడా విడుదల చేసింది. తొలిరోజు తీసుకెళ్లిన హాల్ టిక్కెట్‌నే మిగిలిన ఆరు పరీక్షలకు తీసుకెళ్లాలని.. స్పష్టం చేసింది. ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా ప్రతిపరీక్ష రోజు హాల్ టిక్కెట్‌పై తప్పనిసరిగా సంతకం చేయాలని తెలిపింది. నియామక ప్రక్రియ పూర్తి అయ్యే వరకు హాల్ టికెట్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించింది.

**రేపు హైకోర్టు తీర్పు..**

గ్రూప్–1 ప్రిలిమ్స్‌కు సంబంధించి దాఖలైన పలు కేసులపై హైకోర్టు తుది తీర్పును మంగళవారం వెలువరించనున్నది. ఆయా కేసుల్లో ఇప్పటికే విచారణను పూర్తిచేసిన హైకోర్టు తీర్పును మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు తీర్పునివ్వనుంది. ఈ తీర్పు ఎవరికి అనుకూలంగా వస్తుందోనన్న ఉత్కంఠ నెలకొన్నది. గ్రూప్–1 ప్రిలిమ్స్ ఫైనల్ 'కీ'లో తప్పులున్నట్టు తాము ఆధారాలతో సహా కోర్టుకు సమర్పించామని, కాబట్టి తమకు అనుకూలంగా తీర్పు వస్తుందని అభ్యర్థులు భావిస్తున్నారు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదని, వికీపీడియా, గూగుల్ ఆధారంగా ఫైనల్ 'కీ'ని రూపొందించామని టీజీపీఎస్సీ హైకోర్టుకు తెలపడం వంటి అంశాలు తమకు అనుకూలంగా మారనున్నాయి.




## 18న కోర్టుకు రండి

### కేటీఆర్ ను ఆదేశించిన కోర్టు

**జనపదం, హైదరాబాద్ బ్యూరో:** మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వేసిన కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ నెల 18న కోర్టుకు హాజరై వాంగ్మూలం సమర్పించాలని కేటీఆర్ ను న్యాయస్థానం ఆదేశించింది. సోమవారం ఈ వ్యవహారంపై నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. న్యాయస్థానం దీనిపై వివరణ ఇవ్వాలని కేటీఆర్ ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 18న కేటీఆర్ కోర్టుకు హాజరై వివరణ ఇవ్వనున్నారు. కేసుకు సంబంధించి వాంగ్మూలం ఇవ్వనున్నారు. ఆయనతో పాటు సాక్షులు కూడా వాంగ్మూలం నమోదు చేయనున్నారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ దాసోజు శ్రావణ్ కుమార్, బాల్క సుమన్ కేటీఆర్‌కు సాక్షులుగా ఉన్నారు. అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి కేటీఆర్ కారణమని మంత్రి కొండా సురేఖ ఇటీవల మీడియాతో వ్యాఖ్యానించారు. "ఎన్ కన్వెన్షన్‌ని కూల్చకుండా ఉండాలంటే సమంతను తన దగ్గరికి పంపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇందుకు సమంత ఒప్పుకోకపోవడంతో నాగార్జున ఇంటి నుంచి గెంటేశారు... అని కొండా సురేఖ అన్నారు. కొండా సురేఖ చేసిన ఈ వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో దుమారం రేపాయి. దీంతో కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు. తనపై ఆమె చేసిన వ్యాఖ్యలు తన ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాగే ఇదే కేసులో హీరో నాగార్జున కూడా కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కూడా కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారైన విషయం తెలిసిందే

# బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే..

- కాంగ్రెస్ ఇండ్లు ఇవ్వలే.. కూల్చి వేస్తోంది..
- ఆరు గ్యారెంటీల్లో ఒక్క హామీ నెరవేరలే..
- మరో రెండు నెలల పాటు సభ్యత్వ నమోదు..
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




**స్పాట్ వాయిస్, వరంగల్:** బీఆర్ఎస్, కాంగ్రెస్ విధానాలు ఒక్కటేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ సభ్యత్వ నమోదు మహోత్సవం–2024 లో భాగంగా సోమవారం వరంగల్ జిల్లా ధర్మారంలోని బీజేపీ కార్యాలయంలో వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల సభ్యత్వంపై సమీక్ష సమావేశాన్ని వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ మరింత బలపడేలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలోని గ్రామాల వారీగా పార్టీని మొదటి స్థానంలో తీసుకెళ్లేలా పోలింగ్ బూత్ స్థా యి నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే సాధనంగా ఉండేలా కార్యాచరణ రూపొందించుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతీ నాయకుడు భాగస్వామ్యమై, అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా ప్రతి ఒక్కరూ వందమందిని సభ్యులుగా చేర్పించే లా పని చేయాలని కోరారు.

### ఎన్నికల నేపథ్యంలో ఆలస్యం..

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు ఏడాది ఆలస్యంగా ప్రారంభమైందని కిషన్ రెడ్డి చెప్పారు. ఇప్పటి వరకు 15లక్షల సభ్యత్వాలు వచ్చాయని, మరో రెండు నెలల పాటు సభ్యత్వం నమోదు కొనసాగిస్తామని చెప్పారు. బీఆ ర్ఎస్ పదేళ్లలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన ఒకే విధంగా ఉందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వలేదు.. కానీ హైదరాబాద్ లో ఇండ్లును కూల్చివేస్తోందని మండిపడ్డారు. గత ప్రభుత్వ పథకాలకు కాంగ్రెస్ పార్టీ పేర్లు మార్చిందే తప్పా కొత్తగా ఏమీ చేయలని ఆరోపించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీ లో కేవలం ఒక ఉచిత బస్సు హామీ మాత్రం నేరవేర్చారన్నారు. కర్ణాటక లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు వచ్చే పరిస్థితి లేదని చెప్పారు. తెలంగాణ లో పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఇచ్చిన హామీల అమ లుకు నిధులు ఎలా సమకురుస్తారో స్పష్టత లేదన్నారు. మూసీ సుందరీకరణ పేరిట లక్ష కోట్ల నిధులు కేటాయించారని, ఏవిధంగా ఖర్చు చేస్తారో ప్రణాళిక లే దని ఆరోపించారు. హర్యానాలో సంవత్సరం పాటు రైతు ఉద్యమం నడిపిన.. ఎన్నికల్లో బీజేపీకి హ ర్యానా ప్రజలు పట్టం కట్టార ని,100 రోజుల బీజేపీ పాలనలో అనేక చారిత్రత్మక నిర్ణయాలు తీసుకుందని చెప్పా రు. కాంగ్రెస్ పార్టీకి జమ్మూలో ఒక్క సీటు దక్కాలేదని, 95శాతం ముస్లిలు ఉన్న చోట కూడా బీజేపీకి ఓటింగ్ శాతం పెరిగిందన్నారు.

### తిట్టుకోవడంలో పోటీ...

కాంగ్రెస్ పార్టీ లో గెలిచి సబితా ఇంద్రారెడ్డి కేసీఆర్ కేబినెట్ లో మంత్రిగా పని చేశారని, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ కాంగ్రెస్ బీఆర్ఎస్ పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులు.. తిట్టుకోవడం లో రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని ఆరోపించారు. గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు.. 420 హామీల అమలు పై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ తగ్గిందని, మహారాష్ట్ర, జార్ఖండ్ లో జరిగే ఎన్నికల్లో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

# 'గాంధీ'కి సాయిబాబా పార్థివదేహం

- సందర్శనార్థం ఇంటివద్ద ఏర్పాట్లు..
- భారీగా తరలివచ్చిన నాయకులు, అభిమానులు..
- గన్ పార్కు వద్ద సంతాప సభకు నిరాకరణ
- మాజీమంత్రి కేటీఆర్‌కు చేదు అనుభవం



**జనపదం, బ్యూరో:** మానవహక్కుల నేత ప్రొఫెసర్ సాయిబాబ అంతిమయాత్రను మౌలాలిలోని ఆయన ఇంటి నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు నిర్వహించారు. ఆయన పార్థివ దేహాన్ని కుటుంబ స భ్యులు గాంధీ ఆసుపత్రికి అప్పగించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వద్దకు వివిధ పార్టీల నాయకులు, వామపక్ష నేతలు, అభిమానులు పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

### గన్‌పార్క్ వద్ద ఉద్రిక్తత..

అంతకుముందు గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద సోమవారం ఉదయం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రొఫెసర్ సాయిబాబా పార్థివదేహాన్ని అక్కడ కాసేపు ఉంచి నివాళులు అర్పించాలని చూడగా అందుకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు. సీపీఐ నేత నారాయణ, వామపక్ష నేతలు ప్రొఫెసర్ సాయిబాబ భౌతికకాయానికి నివాళులర్పించారు. పెద్ద ఎత్తున అభిమానులు గన్ పార్క్ కు తరలివచ్చి కామ్రేడ్ సాయిబాబ అమర్‌రహే, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అక్కడ ఓ అయిదు నిమిషాలు సంతాప సమావేశానికి కుటుంబసభ్యులు, అభిమానులు పర్మిషన్ కోరగా శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని అందుకు పోలీసులు నిరాకరించారు. అంబులెన్స్‌లోనే ప్రొఫెసర్ సాయిబాబ భౌతికకాయానికి పలువురు నివాళులు అర్పించారు. మరోవైపు పర్మిషన్ లభించకపోవడంతో సాయిబాబ అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగి, గన్ పార్క్ వద్ద కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. అనంతరం ప్రొఫెసర్ సాయిబాబా భౌతికకాయాన్ని మౌలాలికి తరలించారు. ఇక, సమాజాన్ని చదివేవారు మేధావులు అని, ప్రొఫెసర్ సాయిబాబా అలాంటి వ్యక్తి అని గన్‌పార్కు వద్ద సీపీఐ నేత నారాయణ కొనియాడారు.

### హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి: హరీష్ రావు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళులర్పించారు. మౌలాలిలోని ఆయన నివాసానికి వెళ్లి ప్రొఫెసర్ సాయిబాబా భౌతికకాయానికి హరీష్ రావు, ప్రొఫెసర్ కోదండ రామ్, పలువురు బీఆర్ఎస్ నేతలు ఘనంగా నివాళి అ ర్పించారు. సమాజంలో మార్పు రావాలని, హక్కుల కోసం పోరా డిన సాయిబాబా జైలు నుంచి విడుదలైన కొంత కాలానికే చనిపోవడం బాధాకరం అన్నారు. హక్కుల కోసం పోరాడేవారిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా మృతికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ప్రొ ఫెసర్ కోదండరాం అన్నారు. ఆయనపై కేంద్రం అణచివేత ధోరణితో వ్యవహరించిందని తెలిపారు. హక్కుల కోసం పోరాడిన వ్యక్తిని జైల్లో పెట్టారని, ఆ సమయంలో ప్రజాస్వామ్యవాదులు సాయిబాబా నిర్బంధాన్ని తీవ్రంగా ఖండించారని కోదండరాం గుర్తుచేశారు.


Read Share Follow
janapadam
@janapadam
#janapadam



## రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం..

- ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- ప్రభుత్వ సలహాదారు పోచారం

**జనపదం, నిజామాబాద్ :** రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతుకు అండగా ప్రభుత్వం ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ వాన కాలం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ,ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నం రకం దాన్యాన్నికి ప్రోత్సహకంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

రైతులు సద్వినియోగ పరచుకోవాలని, రైతులు దళారులకు త క్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదని, ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలకు,కామన్ గ్రేడ్ 2300 రూపాయలకు కొనుగోలు చేస్తుందని, రైతులు శుభ్రం చేసి పొల్లు లేకుండా,తేమ 17శాతం లోపు ఉండేల కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ జంగం గంగాధర్, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, రైతులు పాల్గొన్నారు.




## సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా గట్టికల్లు..

- స్వతహాగా బంద్ చేసిన బెల్ట్ షాపుల వారికి ప్రత్యేక ధన్యవాదాలు

**జనపదం, సూర్యపేట :** నాలుగు దశాబ్దాలుగా సమస్యాత్మక గ్రామంగా అధికారుల రికార్డుల్లో నమోదైన సూర్యపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండలం గట్టికల్లు గ్రామం ఐక్యతకు, శాంతికి మారుపేరు అని నిరూపిస్తూ సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా సోమవారం వెలిసింది. అన్ని రాజకీయ పార్టీలు యువజన సంఘాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ఈనెల 2న ప్రారంభించిన మద్యపాన నిషేధ అమలు కోసం ఏకమయ్యారు. మద్యం మహమ్మారితో ఎన్నో కుటుంబాలు ఆగమయ్యాయని ఊరంతా ఒక్కటై ఉద్యమించిన గట్టికల్లు గ్రామం 12 రోజుల్లో అధికారుల సహకారం తో నేటి నుండి సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా రూపు దిద్దుకుంది. గ్రామంలో మద్యం అమ్మినా, తాగినా రూ. 25000 జరిమానా, మద్యం అమ్మకాలు అచూకీ చెప్పిన వారికి రూ.2500 బహుమానం అని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ ఉద్యమానికి సహకారం అందించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, సూర్యాపేట ఎక్సైజ్ సిబ్బంది కి, ఆత్మకూర్ ఎస్ మండల పోలీస్ సిబ్బందికి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కి, గ్రామపంచాయతీ సిబ్బంది, మీడియా మిత్రులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు భూపతి రాములు సోమవారం వివరించారు. ఈ ఉద్యమానికి ఎలాంటి వివాదాలు లేకుండా స్వతహాగా మద్యం అమ్మకాలు బంద్ చేసిన బెల్ట్ షాపుల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐకమత్యంగా మద్య నిషేధం అమలు చేయడం పట్ల గ్రామస్తులకు పలువురు అభినందనలు తెలిపారు.



## పద్మశ్రీ మొగులయ్యకు రాచకొండ కమిషనర్ అండ

**జనపదం, రాచకొండ :** పద్మశ్రీ కిన్నెర మొగులయ్య కి ప్రభుత్వం ఇచ్చిన భూమిలో గోడలను గుర్తు తెలియని దుండగులు కూల్చివేయడంతో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబును ఎల్ బీ నగర్ లోని క్యాంపు కార్యాలయంలో మొగులయ్య కలిసి సమస్య వివరాలను తెలియజేసారు. భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకొంటామని అతనికి సీపీ హామీ ఇచ్చారు. ఆనంతరం కమషనర్ మొగులయ్యని గౌరవ పూర్వకంగా సత్కరించారు. వివరాలిలా ఉన్నాయి. పద్మశ్రీ అవార్డు గ్రహీత మొగులయ్యకు తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం భాగ్ హయత్ నగర్ సర్వే నెం.159 లో 600 గజాల భూమిని మంజూరు చేసింది. మొగులయ్య సదరు ఫ్లాట్ కు చుట్టూ ఫ్రీ కాస్ట్ గోడ నిర్మించుకున్నారు. మొగులయ్య తన ప్లాట్ వద్దకు వెళ్లి చూసేసరికి ఉత్తరం వైపు ఉన్న ఫ్రీ కాస్ట్ గోడను గుర్తుతెలియని వ్యక్తులు కూలగొట్టడంతో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ విషయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ను మొగులయ్య ఎల్ బీ నగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యను వివరించారు. ఆ భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకొంటామని ఈ కేసులో తదుపరి విచారణ చేసి గుర్తుతెలియని నేరస్థులను పట్టుకొని చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ మనోహర్, హయత్ నగర్ సీఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయికి ఎదగాలి..

- చిత్ర పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గౌరవిస్తుంది..
- తెలంగాణకు ప్రతిరూపం గద్దర్
- భావోద్వేగాలను ఆట, పాటలతో ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నతుడు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- గద్దర్ అవార్డుల కమిటీ తొలి సమావేశం



**జనపదం, సెక్రటేరియట్ :** తెలుగు చిత్ర పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదగాలని, తెలంగాణ సినీ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గౌరవిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ సినీ అవార్డుల కమిటీ మొదటి సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సినీ పరిశ్రమ దేశంలోనే కాదు ప్రపంచంలోనే శాసించే స్థాయికి ఎదగాలని అన్నారు. సినీ పరిశ్రమకు ఏ సమస్యలు ఉన్నా వినడానికి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి మీ అందరితో చెప్పాలని కోరినట్టు వివరించారు. సినీ పరిశ్రమల అవార్డుల విషయానికొస్తే నంది అవార్డులు ఒక పండుగలా నిర్వహించేవారని, రాష్ట్ర విభజన తర్వాత గత ప్రభుత్వం దానిని పట్టించుకోలేదన్నారు. తెలంగాణ అంటేనే సాంస్కృతిక జీవనమని, సంతోషమైనా, బాధైనా ఆట, పాటతో తమ బావోద్యేగాన్ని వ్యక్త పరుస్తామనవారు. అందర్నీ అక్కున చేర్చుకొని, ప్రేమించే సంస్కృతి తెలంగాణది అన్నారు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ సమాజాన్ని తెలంగాణ రాష్ట్ర సాధనకు సమాయత్తం చేసి నడిపించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. గద్దర్ ఒక లెజెండ్, ఒక శతాబ్ద కాలంలో ఆయన లాంటి వ్యక్తి పుడతారని నేను అనుకోవడం లేదన్నారు. తెలంగాణ ఆట, పాటను ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని అన్నారు. తెలంగాణలో ఏ గ్రామంలో చూసిన గద్దర్ లాగే పాడాలని ప్రయత్నిస్తుంటారని, ఆయనను అనుకరిస్తుంటారని, ఇలా తెలంగాణ మొత్తానికి గద్దర్ ప్రతిరూపమని తెలిపారు. అడవి, సినిమా, మానవులు, రాజ్యాంగం అన్నిట్లో గద్దర్ తనదైన ముద్ర వేశారని అన్నారు. గద్దర్ మొదట విప్లవోద్యమ బాటలో అడవి బాట పట్టిన కాలక్రమమైన దేశంలోని అన్ని సమస్యలకు భారత రాజ్యాంగమే పరిష్కారమని భావించి దాన్ని ఆయన విస్తృతంగా ప్రచారం చేశారని వివరించారు. అన్ని అంశాలు పరిశీలించే రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరిట సినిమా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించిందని కమిటీ సభ్యులకు వివరించారు. అన్ని అవార్డుల తరహాలోనే అన్ని రంగాలకు గద్దర్ అవార్డులు ఇచ్చుకోవచ్చని తెలిపారు. సినీ పరిశ్రమలోని అందర్నీ గౌరవించుకోవాలి, ప్రతి అవార్డు గొప్పగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందని తెలిపారు. గద్దర్ అవార్డుల కార్యక్రమం గొప్ప పండుగలా జరగాలి, ఏ తేదీన జరపాలనేది కమిటీ నిర్ణయం తీసుకోవాలని కోరారు. కొద్దిరోజుల్లోనే కమిటీ మరో మారు సమావేశమై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం కమిటీ సభ్యులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కాన్సెప్ట్ అద్భుతమైనదని ప్రముఖ సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్ సమావేశంలో డిప్యూటీ సీఎం కు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్కిల్ యూనివర్సిటీలో యాక్టింగ్ స్కిల్స్ నేర్పించేందుకు ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు కోరారు. అన్ని అంశాలు పరిశీలించి ఇంటిగ్రేటెడ్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీలో యాక్టింగ్, కల్చర్ కు సంబంధించిన అంశాలకు చోటు కల్పించడం పై నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమిటీ సభ్యులు నర్సింగరావు, తనికెళ్ల భరణి, సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, దిల్ రాజు, హరిశంకర్, వందేమాతరం శ్రీనివాస్, అల్లాని శ్రీధర్, గుమ్మడి విమల సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ లోనూ దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్లు

- ఇందిరమ్మ పథకంలోనూ ప్రత్యేక కోటా
- త్వరలోనే బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ
- దివ్యాంగుల పరికరాల కోసం బడ్జెట్ లో రూ. 50కోట్లు
- వికలాంగుల జాబ్ పోర్టల్ ఆవిష్కరణలో మంత్రి సీతక్క



**జనపదం, సెక్రటేరియట్ :** రాష్ట్రంలోని దివ్యాంగులకు ప్రైవేట్ ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్ల అమలు అంశాన్ని పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు పాటిస్తామని చెప్పారు. సంక్షేమం, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఆమె దివ్యాంగ పరికరాల కోసం ఈ ఏడాది బడ్జెట్లో రూ. 50 కోట్లు వెచ్చించినట్లు వివరించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్ ఆవిష్కరించిన సీతక్క.. మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరెట్ హెల్ప్ లైన్‌లో పదిమందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. దివ్యాంగులు ఉద్యోగాల కోసం ఇకపై అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలన్నారు. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని, అందుకోసమే పోస్టల్‌లో అందుబాటులోకి తెచ్చామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మరోవైపు ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని కంపెనీలు, కార్యాలయాలకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అలాగే నేరుగా ప్రభుత్వానికే తమ సమస్యలు తెలిపే అవకాశం కల్పించినట్లు చెప్పారు. వారి అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయన్న మంత్రి ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయని చెప్పారు. నిరుద్యోగ దివ్యాంగులకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం వివిధశాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామన్నారు. చాల కాలంగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియను ఇప్పటికే మొదలు పెట్టామని మంత్రి సీతక్క తెలిపారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం చేయూతనిస్తామని చెప్పారు.

# ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం..

- సికింద్రాబాద్ కుమ్మరిగూడలో తీవ్ర ఉద్రిక్తత
- ఆందోళనకు దిగిన స్థానికులు
- మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- శాంతిభద్రతలు దిగజారుతోన్నాయి : మాజీ మంత్రి కేటీఆర్



**జనపదం, సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ మొండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఆదివారం అర్ధరాత్రి ఆలయంలోకి చొరబడిన దుండగులు విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు సహా హిందు సంఘాలకు చెందిన కార్యకర్తలు ఆలయం వద్దకు చేరుకుని ఆందోళన నిర్వహించారు. నిందితులను తక్షణం పట్టుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులను ని లువరించే ప్రయత్నం చేశారు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఇదిలావుండగా ఘటన స్థలానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేరుకుని స్థానికులతో మాట్లాడారు. అలాగే విగ్రహం ధ్వంసం ఘటనను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విగ్రహం ధ్వంసంపై గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క రాజకీయ నాయకుడిని ఘటన స్థలానికి వెళ్ళనిస్తున్నారని, అయితే తనను మాత్రం ఎందుకు గృహనిర్బంధం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.

**విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం**
**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్ లో మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. అందులో భాగంగానే కుమ్మరిగూడ ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేశారని అన్నారు. నాంపల్లి ఘటన మరవకముందే తాజాగా సికింద్రాబాద్ ఘటన జరిగిందని ఆయన మండిపడ్డారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో దుర్గా మాత మండపంలో దుండగులు దొంగతనానికి రాలేదని, విగ్రహాన్ని ధ్వంసం చేయడానికే వచ్చి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా విగ్రహాలు ధ్వంసం చేస్తున్నారని.. ఇటువంటి ఘటనలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో హిందూ దేవాలయాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల వద్ద రాత్రి సమయంలో పోలీస్ పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఇటువంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా.. ప్రభుత్వం, పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో డీజేలపై నిషేధం విధించిన పోలీసులు.. దేవాలయాల పరిరక్షణపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం ఘటనను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు.

**దాడి తెలివితక్కువ చర్య**
**మాజీ మంత్రి కేటీఆర్**

సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ ఆలయంపై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపుతోందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇలాంటి తెలివితక్కువ చర్యలు మన హైదరాబాద్ నగరం యొక్క సహనశీలతకు మచ్చని అన్నారు. దుండగులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత నెలరోజులుగా శాంతిభద్రతలు దిగజారుతోన్నాయని, దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేటీఆర్ అన్నారు.







# ఢిల్లీలో నో క్రాకర్స్..

- కాలుష్యం కోరల్లో ఢిల్లీ.. పెరుగుతున్న కాలుష్యం
- బాణాసంచా కాల్చడంపై జనవరి ఒకటి వరకు నిషేధం

**జనపదం, న్యూ ఢిల్లీ :** శీతాకాలంలో దేశ రాజధానిలో పెరుగుతున్న కాలు ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఢిల్లీలో పొ ల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 14 నుంచి 2025 జనవరి ఒకటో తేదీ వరకు ఫైర్ క్రాకర్స్ కాల్చడంపై నిషేధం విధించింది. అలాగే, బాణాసంచా ఉత్పత్తి, నిల్వ, అమ్మకాలతో పాటు వినియోగంపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రజలంతా సహకరించాలని కోరింది. వాయు కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు జనవరి ఒకటో తేదీ వరకు బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకం, వాడకాన్ని నిషేధిస్తూ సెప్టెంబర్ 9న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ ఆదేశాలు జారీ చేశారు. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా ఢిల్లీలో బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకం, వాడకాన్ని ప్రభుత్వం నిషేధించింది.ఆన్‌లైన్‌లో పటాకుల అమ్మకం మరియు డెలివరీలపై జనవరి 1, 2025 వరకు నిషేధం అమలులో ఉంటుంది. నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు ఢిల్లీ పోలీసులు, డీపీసీసీ, రెవెన్యూ శాఖల సహకారంతో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ తెలిపారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం 21 ఫోకస్ పాయింట్ల ఆధారంగా శీతాకాల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. శీతాకాలం నేపథ్యంలో ఏటా ఢిల్లీలో భారీగా పొగమంచు పేరుకుపోతుంది. దీనికి తోడు చుట్టు పక్కల రాష్ట్రాల్లో వ్యర్థాలను దహనం చేస్తుండడంతో ఆ పొగంతా ఢిల్లీని కమ్మేస్తుంది. ఈ క్రమంలో కాలుష్య నియంత్రణమండలి కీలక నిర్ణయం తీసుకున్నది. ఇప్పటికే నేషనల్ క్యాపిటల్ రీజియన్ పరిధిలో గాలి నాణ్యత సూచి తగ్గుముఖం పడుతుందని పేర్కొంది.



## ఎంబీబీఎస్ విద్యార్థికి చేయూత..

- బీ ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.29 వేల చెక్ అందజేసిన కేటీఆర్

**జనపదం, ఉప్పల్ :** ఎంబీబీఎస్ చదువుతున్న ఓ విద్యార్థికి బీ ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కళాశాల ఫీజు చెల్లించి బాసటగా నిలిచింది. చర్లపల్లి డివిజన్ మధుసుధన్ రెడ్డి కాలనీకి చెందిన లింగోజీ రమేశ్, మంగమ్మ దంపతుల కుమార్తె తేజశ్రీ కొత్తగూడం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. అయితే కళాశాల ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని ఫీజు కట్టేందుకు ఉప్పల్ శాసన సభ్యుడు బండారి లక్ష్మారెడ్డి ముందుకు వచ్చారు. సోమవారం బీ ఎల్ అర్ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో కళాశాల ఫీజు రూ.29 వేల చెక్కును మాజీమంత్రి, బీ ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే టీఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విద్యార్థి తేజశ్రీ కి అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బీ ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. మెడిసిన్ చదువుతున్న పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించి, సమాజానికి గొప్ప వైద్యులను తయారు చేస్తున్నారని కొనియాడారు. ఇలాంటి సేవలను మరింత విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధించి ఫీజు కట్టలేని పేద విద్యార్థులకు తాను ఫీజు చెల్లించి చదివిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్వేషాలను రెచ్చగొట్టే వారిని శిక్షించాలి

**సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని**

**జనపదం, సికింద్రాబాద్ :** మత విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే వారు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని సనత్ నగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ మోండా మార్కెట్ లోని కుమ్మరిగూడ లో గల ముత్యాలమ్మ దేవాలయంలో సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు అమ్మవారి విగ్రహాన్ని ద్వంసం చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకొని ఆలయంలోకి వెళ్లి రిశీలించారు. పోలీసు అధికారులు, స్థానికులను ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు మత ఘర్షణలకు దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నిన్నటి వరకు బతుకమ్మ, దుర్గామాత నవరాత్రులు ఎంతో ఘనంగా, భక్తి శ్రద్దలతో జరుపుకున్నారని, ఇంతలోనే ఈ ఘటన జరగడం బాధాకరం అన్నారు. ఈ ఘటనతో ఒక వర్గం ప్రజలు తమ మనోభావాలను దెబ్బతీసే చర్యగా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇద్దరు ముగ్గురు వరకు బాగస్వాములు అయినట్లుగా స్థానికులు పేర్కొంటున్నారని, వారిలో ఒక్కరు మాత్రమే పోలీసుల అదుపులో ఉన్నారని తెలిపారు. ఈ ఘటనలో ఎంతమంది ఉన్నారో పూర్తిస్థాయి విచారణ జరిపి దోషులు ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మోండా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు నాగులు, మహేందర్, మహేష్, సత్యనారాయణ, అమర్ తదితరులు ఉన్నారు.

# కుక్కల హాస్పిటల్ రద్దు చేయాలి



### హన్మాపూర్ గ్రామంలో ధర్నా

జనపదం, యాదాద్రి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం హన్మాపూర్ గ్రామంలో కుక్కల హాస్పిటల్ ను రద్దు చేయాలని సోమవారం కుక్కల హాస్పిటల్ ముందు గ్రామస్తులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వే నెంబర్ 28 లో కుక్కలకు సంబంధించిన ఆసుపత్రిని ఎలాంటి సమాచారం లేకుండా, గ్రామసభ తీర్మానం లేకుండా పాలకుల ఇష్టాను సారంగా మున్సిపల్ అధికారులకు భూములు ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. అధికారులు కుక్కల ఆపరేషన్ పేరుతో గ్రామాల్లో, పట్టణాల్లో కుక్కలను పట్టుకొచ్చి గ్రామంలో విడిచిపెట్టడం వల్ల గ్రామ ప్రజలపై గొర్రెలపై దాడులు చేస్తున్నాయన్నారు. కొన్ని కుక్కలు ప్రాంతంలో చనిపోవడం వల్ల ఆ ప్రాంతం అంతా దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆస్పత్రిలో పనిచేసే సిబ్బంది దొంగతనాలకు అలవాటు పడ్డారని ఆస్పత్రి నిర్మాణం ప్రమాదకంగా ఉన్నందున వెంటనే ఆసుపత్రి నిర్మాణాన్ని రద్దుచేసి గ్రామ ప్రజలను కాపాడాలన్నారు. గొర్రెల దొంగతనాలను నివారించి, గొర్లకాప రులకు న్యాయం చేయాలని, కుక్కల ఆస్పత్రికి హన్మాపురం గ్రామం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దెయ్యాల నరసింహ, నాగపురి దేవేందర్, గోమరి ఎల్లారెడ్డి, బూరుగు మణికంఠ, రాపాక కృష్ణ, బండి శ్రీనివాస్, రంగ నారాయణ, తునికి శంకర్ చారి, నాగపూరి కొండల్, దుర్గం నర్సింహా, ఉడుత శ్రీను నాగపూరి సత్యనారాయణ, రంగ స్వామి పాల్గొన్నారు.





# పెట్టుబడులతో వస్తే అన్ని సదుపాయాలు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎఫ్ఐటీ కంపెనీకి భరోసా కల్పించిన సీఎం
- దుద్దిళ్లతో కలిసి కొంగర కలాన్‌లోని ఫాక్స్ కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ ఫ్యాక్టరీ సందర్శన..

జనపదం, కొంగరకలాన్ : తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే కంపెనీలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కరలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి హైదరాబాద్ శివారు కొంగరకలాన్‌లోని ఫాక్స్ కాన్ కంపెనీని సీఎం సందర్శించారు. అక్కడ ప్రతినిధులతో సమావేశమై ఫిట్ కేకె పార్కర్ (ఫాక్స్ కాన్ ఇంటర్ కనెక్ట్ టెక్నాలజీ కొంగర కలాన్ పార్క్) కంపెనీ పురోగతి, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం ఫాక్స్ కాన్ చైర్మన్ యాంగ్ లియూతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పించడంలో అన్ని విధాలుగా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. కంపెనీ విస్తరణలో భాగంగా తెలంగాణలో మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ఫాక్స్ కాన్ ముందుకు రావాలని సీఎం కోరారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. రాబోయే కంపెనీలకు సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రాజెక్ట్ సకాలంలో పూర్తి అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఇస్తామన్నారు. తెలంగాణలో కంపెనీ కొనసాగుతున్న, భవిష్యత్ కార్యకలాపాలను సులభతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను సిఎం వివరించారు. సీఎం వెంట ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ,ప్రభుత్వ ఐటీ విభాగం ఉన్నతాధికారులు, ఫాక్స్‌కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.





# ప్రయాణికులపై ‘ప్రత్యేక’ భారం

- ఆర్టీసీ ఛార్జీలు చూసి షాక్..
- పండుగ వేళ నెత్తిన పిడుగు..



**జనపదం, హైదరాబాద్ సిటీ:** దసరా పండుగ కోసం సొంతూళ్లకు వచ్చి తిరిగి వెళ్లే ప్రయాణీకులకు ఆర్టీసీ షాక్ ఇచ్చింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను పెంచి స్పెషల్ సర్వీసులంటూ అమాంతం ధరలు పెంచేసింది. ఏకంగా 50 శాతం చార్జీలు పెంచడంతో ప్రయాణీకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బస్సెక్కిన ప్రయాణీకులు ఇదేంటని కండక్టర్ ను అడిగితే అదంతే మాకు తెలియదు, పై అధికారులను అడగాలని సమాధానమిచ్చారు. రాయితీ పాస్ ఉన్న వికలాంగులు సైతం అదనపు భారం మోయక తప్పలేదు. కనీస ముందస్తు సమాచారం లేకుండా ఇలా ప్రత్యేకం పేరుతో చార్జీలు పెంచడం ఏంటని ప్రయాణికులు ప్రశ్నించారు. కాగా, తెలంగాణలో దసరా అంటే ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకునే పండుగ. బతుకు దెరువు కోసం ఎక్కడికో వలస వెళ్లిన వారు సైతం సొంతూరికి వస్తారు. ఈ పండుగ వేళ ఇలా చార్జీలు పెంచి భారం మోపడం ఎంత వరకు సమంజసమని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం వెలిబుచ్చారు.

**నర్సాపూర్ లో ధర్నా..**

ఛార్జీలు పెంచడంతో మెదక్ జిల్లా నర్సాపూర్లో ప్రయాణికులు ధర్నాకు దిగారు. స్పెషల్ బస్సుల పేరుతో టికెట్ రేట్లు పెంచిన ఆర్టీసీ సంస్థపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా 50 శాతం టికెట్ రేట్లు పెంచడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ టికెట్ ధరలు పెంచలేదు

- రెగ్యులర్, స్పెషల్ సర్వీసుల టికెట్ ధరల్లో తేడాలు సాధారణమే
- బస్సు ఛార్జీల పెంపు ప్రచారం అవాస్తవం
- టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్



**జనపదం, హైదరాబాద్ సిటీ:** దసరా, బతుకమ్మ పండుగ సందర్భంగా బస్సుల్లో టికెట్ ఛార్జీలను పెంచలేదని టీజీఎస్ ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు. టికెట్ ధరలను పెంచారన్న ప్రచారాన్ని ఖండిస్తూ ఆయన ఎక్స్ లో పోస్టు చేశారు. పండుగ సమయాల్లో రెగ్యులర్, స్పెషల్ బస్సుల సర్వీసులలో టికెట్ ధరల్లో తేడాలుండటం సాధారమని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన పండుగలైన దసరా, సంక్రాంతి, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది తదితర సమయాలలో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కుగా సొంతూళ్లకు వెళ్తుంటారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రవాణాపరంగా ఇబ్బందులు తలెత్తకుండా ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు ప్రత్యేక సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోందన్నారు. రద్దీ మేరకే హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతున్నామని తెలిపారు. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళ్తుంటాయని, ఈ నేపథ్యంలో కనీస డీజిల్ ఖర్చుల కోసం టికెట్ ధరలను సవరించుకోవాలని 2003లో జీవో నెంబర్ 16ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందన్నారు. పండుగ సమయాల్లో రెగ్యులర్, స్పెషల్ బస్సుల సర్వీసులలో టికెట్ ధరల్లో తేడా లుండటం సాధారణమని ఆయన వివరించారు.



# ఫుల్లుగా తాగేశారు..

- అంచనాకు మించి లిక్కర్ సేల్స్..
- దసరాకు గుంజుడే గుంజుడు..
- 11 రోజుల్లో రూ.1057 కోట్ల మద్యం విక్రయాలు..

**జనపదం, హైదరాబాద్ సిటీ:** రాష్ట్రంలో ఘనంగా బతుకమ్మ, దసరా ఉత్సవాలను జరుపుకున్నారు. దసరా పండుగ ప్రారంభం అవుతుందంటే వారం రోజుల నుంచే మందు బాబులకు అసలైన పండుగ మొదలైంది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది దసరా పండుగకు 15 నుంచి 25 శాతం మద్యం అమ్మకాలు పెరిగాయి. దసరా పండగకు మద్యం ఎక్కువగా అమ్ముడవుతుందని ఊహించిన వ్యాపారులు ముందుగానే స్టాక్ పెట్టుకున్నారు. అనుకున్నట్లుగానే స్టాక్ అంతా సేల్ అయిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 2,620 వైన్ షాపులతోపాటు వెయ్యి కంటే ఎక్కువగా బార్లు, క్లబ్‌లు, పబ్‌లు ఉన్నాయి. వీటిన్నింటికి దసరా ముందు రోజు అనగా శుక్రవారం దాదాపుగా రూ.205 కోట్ల స్టాక్ ఎక్సైజ్ డిపోల నుంచి చేరిందని గణాంకాలు తెలుపుతున్నాయి. మిగతా రోజులతో పోలిస్తే దసరా పండుగ రోజుల్లో మద్యం అమ్మకాలు 20 నుంచి 25 శాతం పెరిగాయి. అక్టోబర్ 10వ తేదీన అయితే రూ.139 కోట్ల మద్యం వైన్ షాపులకు చేరింది. అక్టోబర్ ఒకటవ తారీఖు నుంచి 11వ తారీఖు వరకు రూ.1,057.42 కోట్ల విలువైన మద్యం అమ్ముడైందని గణాంకాలను అధికారులు వెల్లడించారు. అయితే ఇందులో 10.44 లక్షల కేసుల లిక్కర్, 17.59 లక్షల కేసుల బీరు అమ్ముడు పోయిందని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో ఈ నెల 10వ తేదీ వరకు రూ.852.4 కోట్ల విలువైన 8.36 లక్షల కేసుల లిక్కర్, 14.53 లక్షల కేసుల బీరు సేల్ అయినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి.

**తాగేశారు..**

రాష్ట్రంలో దసరా పండుగ నేపథ్యంలో మద్యం విక్రయాలు సరికొత్త రికార్డులకు చేరాయి. పండుగ వేళల్లో రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. నవరాత్రి పర్వదినాల్లో రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో రూ.1057 కోట్ల విక్రయాలు జరిగాయి. పండుగ వేళల్లో రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. నవరాత్రి పర్వదినాల్లో రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో రూ.1000 కోట్లకు పైగా విక్రయాలు జరిగాయి. వైన్స్ లు, మద్యం దుకాణాలతో పాటు పబ్బుల్లోనూ విక్రయాలు పెరగడంతో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరింది. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ నగరంలోనే పెద్ద ఎత్తున మద్యం అమ్మకాలు సాగాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా శని, ఆదివారాల్లో అమ్మకాలు రెట్టింపయ్యాయని చెప్పారు.

**డబ్బులే డబ్బులు..**

నిజానికి పితృ అమావాస్య, పండుగ చివరి వరకు మద్యం విక్రయాలు జరిగాయి. తెలంగాణలో మొత్తం 2,260 మద్యం దుకాణాలు ఉండగా 1,171 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. అదే సమయంలో హైదరాబాద్‌లో పబ్‌లు సైతం ఉన్నాయి. యేటా దసరా పండగ మొదలైనప్పటి నుంచి మద్యం విక్రయాలు పెద్ద ఎత్తున సాగుతూ వస్తుంటాయి. ఈ క్రమంలో ఎక్సైజ్‌శాఖ సైతం రాష్ట్రవ్యాప్తంగా భారీగానే మద్యం నిల్వలను అందుబాటులో ఉంచింది. ఈ ఏడాది సెప్టెంబర్ చివరి వరకు రూ.2,838.92 కోట్ల విక్రయాలు జరిగాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి 11 వరకు రూ.1,057కోట్ల విలువైన 10.44లక్షల మద్యం కేసులను విక్రయించినట్లు గణాంకాలు పేర్కొన్నాయి. వీటితో పాటు రూ.17.59 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరిగాయి. ఇక మద్యం విక్రయాల్లో రంగారెడ్డి జిల్లా అగ్రస్థానంలో నిలువగా ఆ తర్వాత కరీంనగర్, నల్గొండ, వరంగల్ నిలిచాయి. దసరా పండుగ చివరి మూడురోజుల్లోనే విక్రయాలు మరీ ఎక్కువగా జరిగాయి. ఎక్సైజ్ డిపోల నుంచే రూ.205.42కోట్ల మద్యం వైన్స్ లకు చేరింది.




# పిడుగు పడి మహిళ మృతి

- ఒకరికి గాయాలు

**జనపదం, నల్లొండ :** పిడుగు పడి మహిళ మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలంలో జరిగింది. సోమవారం రామచంద్రాపురం రోడ్డులోని బృందావనపురం క్రాస్ రోడ్ లో ఉన్న బంతి పూల తోటలో బృందావన పురం గ్రామానికి చెందిన ఇరువురు మహిళలు పనిచేస్తున్నారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మామిడి రమణ (22), అనే మహిళ కూలీతో పాటు బంతి తోట రైతు భార్య మామిడి పద్మ పక్కనే ఉన్న యాప చెట్టు కింద కూర్చొని భోజనం చేస్తున్నారు. ఈ క్రమంలో 20 అడుగుల దూరంలో ఉన్న పొలంలో పిడుగు పడింది. ఈ ఘటనలో మామిడి రమణ అక్కడికక్కడేమృతి చెందింది. కొద్ది దూరంలో కూర్చున్న మామిడి పద్మకు గాయాలయ్యాయి. విషయాన్ని గమనించిన రైతులు వెంటనే 108 కు ఫోన్ చేయగా నడిగూడెం ప్రభుత్వ వైద్యశాలకు 108 లో తరలించారు. మామిడి రమణ మృతి చెందిందని, పద్మకు రెండు కాళ్లు, ఒక చెయ్యి సచ్చుపడ్డాయని వైద్యులు ధ్రువీకరించటంతో పద్మను వైద్య చికిత్సల కోసం ఖమ్మం ప్రైవేటు వైద్యశాలకు తరలించినట్లు బంధువులు తెలిపారు.

**పిడుగు పడి మూడు ఆవులు మృతి**

**జనపదం, మానుకోట :** మహబూబాబాద్ జిల్లా అమనగల్ గ్రామంలో పిడుగు పడి మూడు ఆవులు మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. ఆమనగల్ గ్రామ శివారు బలరాం తండాకు చెందిన పకిర, రాంజాకు చెందిన మూడు అవులను చెట్టు కింద కట్టేయగా వాటిపై పిడుగు పడి అక్కడికక్కడే మరణించాయి. ఆవులు మరణించడంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. ఆర్థికంగా నష్టపోయామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.




# కాంగ్రెస్ అంటేనే మోసం..

**(మొదటిపేజీ తరువాయి)** ఇప్పటికీ రైతుబంధు వేయలేదని రాష్ట్ర మంత్రులు, సీఎంకు ప్రజల సంక్షేమంపై అసలు ధ్యాసే లేదన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందని, నేడు అభివృద్ధి మాటే లేదని, పాలన గతి తప్పిందన్నారు. ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి కష్టాలు తొలగించాలేగానీ, కాంగ్రెస్ వారికి కొత్త కష్టాలు తెచ్చి పెడుతోందని విమర్శించారు. గత ప్రభుత్వం నారాయణఖేడ్ లాంటి వెనుకబడిన ప్రాంతానికి మిషన్ భగీరథ ద్వారా తాగడానికి నీళ్లు ఇచ్చిందని, నేడు మంచినీళ్లు దొరక్క బావిలో కలుషితమైన నీరు తాగి ఇద్దరు మృతి చెంది మరెందరో ఆసుపత్రుల పాలయ్యారని హరీష్ రావు విచారం వ్యక్తం చేశారు.

**మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ...**

భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణ రాష్ట్రం నిదర్శనం అన్నారు. అన్ని కులాలు మతాలు ప్రాంతాల ప్రజలు ఇక్కడ సంతోషంగా జీవిస్తున్నారన్నారు. పదేళ్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కేసీఆర్ పాలన కొనసాగింది. దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. అలయ్ బలయ్ సందర్భంగా ఎమ్మెల్సీ, కవి గాయకులు దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కవితలు, ఆటపాటలతో గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ కొనసాగిస్తున్న అసమర్థ పాలనపై వర్ణించారు. వారి ఆటపాటతో పార్టీ శ్రేణులు, ప్రజలు ఉత్తేజంతో పొంగిపోయారు. కాగా, నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.





# పోతరా.. లేదా...?

**(మొదటిపేజీ తరువాయి)** మరో 10 మంది ఐఏఎస్ లకు డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ సెంటర్ (డీఓపీటీ) ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16లోగా వారిని ఇక్కడి నుంచి రిలీవ్ కావాలని ఆదేశించింది. ఈ క్రమంలో డీఓపీటీ ఉత్తర్వులను సవాల్ చేస్తూ నలుగురు ఐఏఎస్ లు కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ఇప్పటికే తెలంగాణ కేడర్ కావాలని విజ్ఞప్తి చేసిన 11మంది ఆలిండియా సర్వీసెస్ అధికారులకు కేంద్రం నో చెప్పింది. జీహెచ్ఎంసీ కమిషనర్ గా పనిచేస్తున్న ఆమ్రపాలి.. తనకు తెలంగాణ కేడర్ కావాలని కోరింది. దీనిపై సమీక్షించిన డీఓపీటీ.. తెలంగాణ కేడర్ ను కేటాయించే ప్రసక్తే లేదని తేల్చి చెబుతూ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు తెలంగాణ విద్యుత్ శాఖ కార్యదర్శి రొనాల్డ్ రోస్ కూడా ఇదే ఆదేశాలు జారీ చేసింది. మొత్తం 11 మంది ఐఏఎస్‌లు తెలంగాణ కేడర్ కావాలని కేంద్రానికి రిక్వెస్ట్ పెట్టుకున్నారు.

2014 ఏపీ విభజన తర్వాత తెలంగాణ కేడర్ కావాలని కేంద్రాన్ని 11 మంది ఆలిండియా సర్వీసెస్ అధికారులు కోరారు. తెలుగు రాష్ట్రాల్లో ఆలిండియా సర్వీసెస్ అధికారుల మార్పులను చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. గడిచిన 10 సంవత్సరాలలో డీఓపీటీకి సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. డిప్యూటేషన్ మీద పని చేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్ లను తక్షణమై రిలీవ్ అయి ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్రం తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

**మేం వెళ్లం..**

కాగా.. ఢిల్లీలో ఇటీవల జరిగిన డీఓపీటీ సమావేశానికి ఈ అధికారులు హాజరయ్యారు. ఆ సమావేశంలో సొంత రాష్ట్రాలకు వెళ్లలేమని పిటిషన్ ఇచ్చారు. ఈ క్రమంలో ఆ పిటిషన్ క్యాన్సిల్ అయింది. సొంత రాష్ట్రాలకు వెళ్లాల్సిందే అంటూ ఆదేశాలు ఇచ్చింది. దీంతో వారు ప్రస్తుతం కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కేంద్ర పరిపాలన ట్రైబ్యూనల్ మంగళవారం విచారణ జరపనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే తెలంగాణ నుంచి వెళ్లేందుకు విముఖత చూపుతున్న అధికారులు సీఎస్ శాంతికుమారితో అత్యవసరంగా సమావేశమయ్యారు. వాకాటి కరుణ, రోనాల్డ్ రాస్, ఆమ్రపాలి తాము ఏపీకి వెళ్లబోమంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. వీరందరూ తమకు తెలంగాణ కేడర్ కావాలని కేంద్రంలోని డీవోపీటీ శాఖకు గతంలో దరఖాస్తు చేసుకున్నారు. ఆమ్రపాలి తన యూపీఎస్సీ అప్లికేషన్‌లో పర్మినెంట్ అడ్రస్ విశాఖది ఇచ్చారు. అందువల్ల ఆమెను ఏపీ కేడర్‌కు కేటాయించారు. తనను తెలంగాణ స్థానికురాలిగా గుర్తించాలని ఆమె కోరినప్పటికీ...ఆ అభ్యర్థనను ప్రత్యూష్ సిన్హా కమిటీ గతంలోనే తిరస్కరించింది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున కేంద్రం ఇప్పుడు తాజాగా ఏపీకి వెళ్లాల్సిందేనని ఆదేశాలను జారీ చేసింది.


Printed and Published Mallika. On behalf of Sri Krishna Vande Jagadgurum Publications, Published at Banjara Hills Road , Erramazill 6-3-562-14, Hyderabad - Telangana 500082. Printing at Colour Graphics, 2-6-652/12, Amberpet Musarambagh Road ,Hyderabad, 500013 Telangana. Editor Sramik (Responsible for selection of News under the PRB act )
Reg no APTEL / 2012/46581, Phone Number 9849290606, Email ID : janapadham0606@gmail.com





Read Share Follow janapadam @janapadam #janapadam